జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం


పాకాల సరస్సు

ఖిలావరంగల్, జూలై 20: జిల్లావ్యాప్తంగా శనివారం మోస్తరు వర్షం కురిసింది. సగటును 24.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గీసుగొండలో 25.6, దుగ్గొండిలో 26.2, నల్లబెల్లిలో 22.4, నర్సంపేటలో 24.6, ఖానాపురంలో 28.4, చెన్నారావుపేటలో 25.4, సంగెంలో 23.0, వర్ధన్నపేటలో 26.4, రాయపర్తిలో 16.8, పర్వతగిరిలో 23.8, నెక్కొండలో 26.4, ఖిలావరంగల్‌లో 28.2, వరంగల్ మండలంలో 26.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న రెం డు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

పాకాల నీటిమట్టం 21.6 అడుగులు

ఖానాపురం: ఖానాపురం మం డలంలోని పాకాల సరస్సు నీటిమట్టం శనివారం సాయంత్రానికి 21.6 అడుగులకు చేరింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సరస్సులోకి వరదనీరు చేరుతున్నది. పూర్తిస్థాయి 30.2 అడుగులు కాగా, 24 అడుగులకు చేరితే వానకాలం పూర్తిస్థాయిలో వరి సాగవుతుంది. కాగా, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధర్మారావుపేటలో కొల్లూరి నర్సయ్యకు చెందిన పెంకుటిల్లు నేలమట్టమైంది. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని కోరాడు.

భక్తులకు ప్రత్యేక పార్కింగ్

కాశీబుగ్గ, జూలై 20: భద్రకాళీ ఆలయంలో ఆదివారం భక్తులకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు మట్టెవాడ సీఐ గోపి తెలిపారు. నేడు భద్రకాళీ అమ్మవారు శాకంబరీగా దర్శనమిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తమ వాహనాలను ఎల్‌బీ కళాశాల మైదానం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ అయిన శ్రీ మంచాల అశ్విన్ S/o. చిరంజీవి, వయస్సు: 36 సం||లు, వృత్తి: వ్యాపారం, నివాసము ఇంటి నెం. 11-22-493, కాశీబుగ్గ, వరంగల్ జిల్లా గారు, వరంగల్ జిల్లా మరియు మండలం, లక్ష్మీపురం గ్రామంలోగల సాయిఅమ్ము రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ విస్తీర్ణం 1347 చ.అడుగులు గల ప్లాట్ నెం. 501 యొక్క అస్తిని శ్రీ ముసిపట్ల నరేష్ S/o. నరేందర్ గారి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ముసిపట్ల నరేందర్ S/o. వెంకటనారాయణ, నివాసము ఇంటి నెం. 17-7-184, ఉర్సు, కరీమాబాద్, వరంగల్ జిల్లా గారితో విక్రయ ఒప్పందం ఏర్పరచుకొని కొంత విక్రయ ధనం ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ చేసుకోనుటకు ముందు ఈ ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా, ఎవ్వరికైనా ఈ భూమిపై హక్కు లేదా ఇతరాత్ర ఎట్టి అభ్యంతరమున్నచో (చట్టపరమైన) ఈ ప్రకటన జారీ చేసిన (7) ఏడు రోజులలో ఆధారములతో ఈ క్రింది అడ్రసులో తెలుపగలరు. గడువు లోపల ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు రానిఎడల అట్టి భూమి సక్రమమే అని తలచి నాక్లయింటు తన పేరున రిజిస్ట్రేషన్ దస్తావేజు చేయించుకొందురు.

భూమిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టూ స్కై మరియు ప్లాట్ నెం.502, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టూ స్కై.

(నాక్లయింటు ఆదేశానుసారం జారీచేయనైనది)

సం/– **మాచెర్ల మేఘనాథ్** MCA, LL.M
న్యాయవాది, H.No.: 18-4-4/1/A,
ఉర్సు–చమన్, కరీమాబాద్, వరంగల్.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ శ్రీమతి డి. ప్రీతి గారికి షేర్ ఉన్నటువంటి స్థిరాస్తి హౌస్ మరియు ఓపెన్ ప్లేస్ GWMC H.No. 1-1-266 విస్తీర్ణం 342.22 చ.గజాలు లేక 286.098 చ.మీటర్స్ ఇట్టి గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 1165.00 Sft ఫస్ట్ ఫ్లోర్ ఏరియా 1240.00 Sft మరియు సెకండ్ ఫ్లోర్ ఏరియా 1240.00 Sft ఆఫ్ ప్రశాంత్ నగర్, వడ్డేపల్లి, హనుమకొండ టౌన్ & జిల్లా, GWMC వరంగల్, ఇట్టి స్థిరాస్తి నా యొక్క క్లయింట్‌కి వారసత్వంగా వచ్చింది ఇట్టి స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క తల్లిదండ్రులు మరియు అన్న గార్లు అయిన శ్రీ కాసుపటి @ వడ్డేమని కృష్ణ, శ్రీమతి వెలపుకొండ మేరి మరియు శ్రీ రవితేజ వడ్డేమని గార్లు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు కావున వారిపై నా యొక్క క్లయింట్ సివిల్ దావా వేసింది అట్టి కేసు నంబర్ O.S.No. 1128/2023 ఇట్టి కేసు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ హనుమకొండలో ఉంది కావున ఇట్టి స్థిరాస్తిని వారికి అమ్మడానికి ఎలాంటి హక్కు లేదు కావున ఇట్టి స్థిరాస్తిని ఎవ్వరైనా కొన్న యెడల అది చెల్లనేరది మరియు వారిపై చట్ట రీత్యా చర్య తీసుకొనబడును.

SCHEDULE PROPERTY

All that part and parcel of land of the House portion of the suit Schedule Property is a Residential house with open Place corresponding GWMC bearing H.No.1-1-266, constructed area plus open area total land to an extent of 342.00 Sq. Yards or 286.098 Sq. Mtrs. With its RCC Ground Floor plinth area 1165.00 Sft, RCC First Floor Plinth area upto Slab Level of 1240.00 Sft, and RCC Second Floor Plinth area upto Slab level of 1240.00 Sft,Situated at Prashanth Nagar,Waddepally, Water Tank Storage, Hanumakonda Town & District within the limits of GWMC, Warangal. **BOUNDARIES East :** Plot of P.V.Narayana Reddy, **West :** Plot of Murali Krishna **North :** 40' Feet Road, **South :** Plot of K Upendra

Sd/- **MIRIYALA VENU,** Advocate
Hanumakonda Cell No.8309310490

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Naddunuri Prashanth. S/o: Saraiah, Age: 25 years. Occ: Student, R/o: H.No. 6-177, Guduru village Kamalapur mandal of Warangal Urban dist (Presently now Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale disputes etc, shall agreements Court Attachment, court be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Kamalapur village, the survey number 848, a vacant house place to an extent of 181.50 Square yards its equivalent to an extent of 151.73 Square meters, within the boundaries
East: Vendor Land,
West: Vendor Land,
North: Plot of Esampally Yakub,
South: Road,
Is situated at Kamalapur village and mandal of Hanamakonda dist
Date: 18-07-2024

Sd/- **G.LAXMANA MURTHY**
Advocate, Huzurabad
Cell: 9440389866

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

RENT/ LEASE



★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

PLOT FOR SALE



★వరంగల్ హైవేలోని ఆలేరు–కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

WANTED

★కేంద్ర ప్రభుత్వం సంస్థ LIC యొక్క SBA Officeలో పని చేయుటకు Office Assistant (Female Above 21 Yrs.) కావలెను. (అ: డిగ్రీ ఆపైన M/F). సంప్ర: 9440120885, 8341666341.
NTW-00

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం||ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

CHANGE OF NAME

★I, **RAFIYA BEGUM, W/o. MOHAMMED MAHABOOB,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal Dist.-506002, T.S., India, have Changed my name to **RAFIYA** and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

★I, the undersigned **POLU SHANKARAIAH** (New Name), previously called **POLU SHANKAR** (Old Name), R/o. H.No, 11-12-554, O-City, Near Venkatrama Theater, Warangal Dist. 506002. T.S., India, and solemnly declare.
NTW-17160

OLD AGE HOME

★**ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు,** పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భద్రకాళీ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు

- హైకోర్టు ఆదేశాలతో కూల్చివేతలు
- బండ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిరసన
- ఎఫ్‌టీఎల్ జోన్‌ను ఎత్తివేయాలని నివాసితుల విజ్ఞప్తి
- ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వేడుకోలు

కాశీబుగ్గ: నిరసన తెలుపుతున్న బండ్ అభివృద్ధి కమిటీ సభ్యులు

భద్రకాళీ ఎఫ్‌టీఎల్ ప్రాంతంలోని నిర్మాణాలను కూల్చి వేస్తున్న అధికారులు

వరంగల్, జూలై 29: భద్రకాళీ చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలను బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి అధికారులు కూల్చివేతలను చేపట్టారు. నెల రోజుల క్రితం నగరంలోని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై బల్దియా, ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలకు బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలతో బల్దియా అధికారులు భద్రకాళీ చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలోని నిర్మాణాలను కూల్చివేశారు. పద్మాక్షి బైపాస్ రోడ్డు జయ నర్సింగ్ కాలేజీ నుంచి భద్రకాళీ బండ్ వరకు, హంటర్ రోడ్డులోని బొందివాగు నుంచి సంతోషిమాత కాలనీ వరకు ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను తొలగించారు. మొత్తం 28 రేకుల షెడ్లు 78కాంపౌండ్ వాల్స్‌ను అధికారులు కూల్చివేశారు.

వర్షాకాలంలో మునుగుడే..

నగరంలో ప్రతి ఏడాది వర్షాకాలంలో భద్రకాళీ బండ్‌ను ఆనుకొని ఉన్న ప్రాంతాలు వరద నీటిలో మునుగుడు పరిపాటిగా మారింది. సంతోషిమాత కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీల్లోని వందల గృహాలు ముంపు బారిన పడుతున్నాయి. వందలాది కుటుంబాలు వరద నీటిలో చిక్కుకుంటున్నాయి.

రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలి

కాశీబుగ్గ: వరంగల్‌లోని భద్రకాళీ చెరువు(హంటర్ రోడ్డు) ఫోర్‌షేర్ బండ్‌ను నివాసితుల రెసిడెన్షియల్ జోన్‌గా మార్పు చేయాలని బండ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ డిమాండ్ చేశారు. హంటర్‌రోడ్డులో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఇటీవల గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్‌కు తమ సమస్యలు విన్నవించినట్లు ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రి తం ఇక్కడ ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నామని, పేద, మధ్య తరగతి ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తమకు సడలింపు ఇవ్వాలని కోరారు. 1971 మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎఫ్‌టీఎల్‌గా ఈ ప్రాంతాన్ని ఆమోదించారన్నారు. ఈ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్ గా మార్పు కోరుతూ పలుమార్లు ప్రభుత్వాలు, అధికారులకు విన్నవించామన్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

24 ఏళ్లుగా నివాసం..

కుడా అధికారులు 9/99 నంబర్ డి.పిలోని సర్వే నంబర్ 649లో ఉన్న భద్రకాళీ చెరువు ఫోర్‌షేర్ బండ్ ప్రాంతంలో 36 మందికి పట్టాలు మంజూరు చేశారని మర్రి రవీందర్ అన్నారు. ఆ కుటుంబాలు 24 ఏళ్ల నుంచి నివాసముంటున్నారని గుర్తుచేశారు. 1997 అక్టోబర్ 7న అప్పటి కమిషనర్ అరవింద్‌కుమార్ (ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్) స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పుడు హంటర్‌రోడ్డులోని ఇరువైపులా నివాసితుల భూమి యజమానుల గృహాలు, స్థలాలను రూలర్ చేయడానికి భద్రకాళీ ఫోర్‌షేర్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు కనీసం రూ. 2 వేలు ప్రతి వ్యక్తికి అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. 1996–97లో భద్రకాళీ చెరువును కార్పొరేషన్‌కు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చినట్లు తెలిపారు. ఫోర్‌షేర్ బండ్ నిర్మాణం తర్వాత నీటి విస్తరణ ప్రాంతం బండ్ లోపల మాత్రమే పరిమితమైందన్నారు. ఇప్పటి వరకు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు మార్చలేదన్నారు. నివాసితుల గృహాలు రూలర్ చేయలేదన్నారు. అలాగే, ప్రభుత్వం సి.నో 638, 639, 640లో ఉర్సు రెవెన్యూ విలేజ్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్మించిందని తెలిపారు. విశ్వవిద్యాలయం స్థాపన తర్వాత ఫోర్‌షేర్ బండ్ హంటర్‌రోడ్డు ఇరువైపులా ప్రాంతానికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. దీంతో కార్పొరేషన్ ద్వారా భవన అనుమతులు, సీసీరోడ్లు, బీ–7 రోడ్లు, విద్యుత్ లైన్లు, గ్రామ నాళాల వంటి అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నివాస గృహాలతోపాటు సెమీ కమర్షియల్ గృహాలుగా మారిపోయాయని వెల్లడించారు. ఎఫ్‌టీఎల్ జోన్ ఇంకా కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని వెంటనే రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని అధికారులకు పలుసార్లు వినతులు అందించామని గుర్తుచేశారు. అయినా అధికారులు పెండింగ్‌లోనే ఉంచారన్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎఫ్‌టీఎల్ జోన్‌ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

టౌన్‌షిప్ ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలి

ఖిలావరంగల్, జూలై 20: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్‌షిప్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం ఆమె మెగా టెక్స్‌టైల్ పార్కు భూసేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. టౌన్‌షిప్‌లో మౌలిక వసతులు, క్రీడా మైదానం, కమ్యూనిటీ హాల్, స్కూల్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసి అందించాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఇన్‌చార్జి ఆర్డీవో కృష్ణవేణి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఈఈ సునీత, ఆర్‌అండ్‌బీ అధికారి జితేందర్‌రెడ్డి, నటరాజ్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జూలై 20: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలు బయటకు వెళ్లకుండా చూడాలని, రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షత ప్రాంతాలకు తరలించాలన్నారు. అధికారులు వారికి భోజన సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సీవీసీ సభ్యుడిగా కరాటే ప్రభాకర్

ప్రభాకర్

ఖిలావరంగల్, జూలై 20: భారత ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ విజిలెన్స్ కమిషన్(సీవీసీ) సభ్యుడిగా శివనగర్‌కు చెందిన కరాటే(కొయ్యాడ) ప్రభాకర్‌ను నియమించినట్లు కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఆయన నియామక పత్రం అందుకున్నారు. 1964లో స్థాపించిన సీవీసీకి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించినట్లు ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ సంస్థల్లోని అధికారులకు విజిలెన్స్ విధుల్లో భాగంగా కార్యాచరణతోపాటు అమలు చేయడం, సమీక్షించడం, సంస్కరించడంలో సీవీసీ సలహా ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సీపీ

సుబేదారి, జూలై 20: భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, వాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులు అందుబాటులో ఉండి వరద నీటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాలు జారీ చేశారు. వరంగల్‌లో ముంపునకు గురయ్యే కాలనీల్లో ముందుస్తు చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'


ఎస్సై వెంకటేశ్వర్లు

దుగ్గొండి, జూలై 20: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకే సమయంలో నీటిలోకి వెళ్లొద్దని కోరారు. విద్యుత్ స్తంభాలను తాకొద్దని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దని సూచించారు. వాగులు, వంకలు ఉప్పొంగే సమయంలో దాటేందుకు సాహసం చేయొద్దని, రహదారులపై చెట్లు విరిగిపడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

శిథిల ఇండ్లలో ఉండొద్దు..

నల్లబెల్లి: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున శిథిలావస్థలో ప్రజలు ఉండొద్దని ఎస్సై ప్రశాంత్‌బాబు ప్రకటనలో కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులతో సమీక్ష

పర్వతగిరి, జూలై 20: గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులతో శనివారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు పలు సమస్యలపై అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సమీక్షలో తహసీల్దార్ వెంకటస్వామి, డీటీ హారతి, సీనియర్ అసిస్టెంట్ బి.కస్నానాయక్, ఆర్‌ఐ భారతి, గణాంక అధికారి శ్రవణ్, సర్వేయర్ శ్యామ్‌లాల్, జూనియర్ అసిస్టెంట్లు వీరేశ్, శంకర్, రమేశ్, చైతన్య, నజ్మా, సుమతి, కంప్యూటర్ ఆపరేటర్ శివరాజ్ పాల్గొన్నారు.

కోతకు గురైన ఎల్గూర్ కట్ట

సంగెం, జూలై 20: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎల్గూర్‌చెరువు కట్ట ఏనుగుండ్లు మలుపు వద్ద కోతకు గురైంది. కట్టపై కంకర, మొరం కూడా కొట్టుకపోయింది. కట్టపై నుంచి వాహనాలు వెళ్తే గొయ్యి ఏర్పడి కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది చెరువు నిండి కట్ట తెగిపోయే ప్రమాదం ఉండడంతో మత్తడి రాళ్లను తొలగించి నీటిని బయటకు పంపించారు. ఆ పనులు పూర్తి కాకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నల్లబెల్లి, జూలై 20: బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. నిరుద్యోగులకు బాసటగా నిలిసేందుకు బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మహాధర్నాకు మండలం నుంచి తరలకుండా బీజేవైఎం మండల అధ్యక్షుడు సుదగాని ప్రశాంత్‌తోపాటు మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్‌గౌడ్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను ఎస్సై ప్రశాంత్‌బాబు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను అమలు చేసే వరకూ ఉద్యమిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కరీమాబాద్/నల్లబెల్లి/పోచమ్మమైదాన్, జూలై 20: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాని వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం ఆయన మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లె గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం కొర్ర సాంబయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వరంగల్ దేశాయిపేటలోని ప్రభుత్వ సీకేఎం డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్‌రావు పండ్ల మొక్కలు నాటారు.

'విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వాలు'

గీసుగొండ, జూలై 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సాయిరాం విమర్శించారు. కోనాయిమాకులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 1, 2వ తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న జాతీయ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకులు మహేశ్, రాజు, వంశీ, అజయ్ పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ జోనా

'ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి'

వర్ధన్నపేట, జూలై 20: ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ.జోనా సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. వార్డుల వారీగా పర్యవేక్షణ చేస్తూ కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలన్నారు. నీటి కాలుష్యం జరగకుండా ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. సమీక్షలో మున్సిపల్ మేనేజర్ కిరణ్, రెవెన్యూ అధికారి శ్రావణ్‌కుమార్, కాసర్ల ఐలయ్య, శంకర్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించాలి'

వర్ధన్నపేట/ రాయపర్తి, జూలై 20: ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని వరంగల్ జడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. శనివారం ఆయన వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి కార్యాలయంలోని దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. రాయపర్తిలో జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో గూడూరు రాంరెడ్డి పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులు, రిజిస్టర్లు, సిబ్బంది హాజరు పట్టికలు, పనితీరును పరిశీలించారు. గ్రామంలో పర్యటించి కాలనీల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో కిషన్‌నాయక్, ఎంపీవో రామ్మోహన్, కార్యదర్శులు అశోక్‌నాయక్, మహేందర్‌నాయక్, కారోబార్ రాంచంద్రయ్య ఉన్నారు.

శాకంబరీగా కనకదుర్గ

శాకంబరీ అలంకరణలో అమ్మవారు

కరీమాబాద్/పోచమ్మమైదాన్, జూలై 20: వరంగల్ 32వ డివిజన్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటలోని నాగదేవతా సహిత కనకదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం అమ్మవారు శాకంబరీమాతగా దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రధాన పూజారి పాలకుర్తి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో అలంకరించి పూజలందించారు. ములుగురోడ్డులోని దత్తక్షేత్రంలో మహాలక్ష్మి అమ్మవారిని శాకంబరీగా అలంకరించారు.

పెచ్చులూడుతున్న స్కూల్ భవనం

ఖిలావరంగల్, జూలై 20: మధ్యకోటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం స్లాబ్ పెచ్చులూడుతోంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు బిల్డింగ్ పూర్తిగా నానిపోయింది. శనివారం విద్యార్థులు లేని సమయంలో స్లాబ్ పెచ్చులు ఊడిపడడంతో ప్రమాదం తప్పింది. నిలిచిపోయిన నూతన భవనం పనులు ప్రారంభించాలని తల్లిదండ్రులు కోరారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి

నర్సంపేటరూరల్, జూలై 20: విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని పర్యావరణ వేత్త, సీడబ్ల్యూసీ మెంబర్ కజాంపురం దామోదర్ అన్నారు. గురిజాల జడ్పీహెచ్‌ఎస్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓరుగల్లు, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ హనుమకొండ సంయుక్తంగా సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆటంకాలను అధిగమిస్తే విజయం సాధిస్తారన్నారు. హెచ్‌ఎం రాంచందర్‌రావు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యుగేంధర్, ఈగ సత్యనారాయణ పాల్గొన్నారు.

మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి

ఖిలావరంగల్/నర్సంపేటరూరల్, జూలై 20: మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రాష్ట్ర మత్స్య అభివృద్ధిని బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ ముదిరాజ్ యూత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంగరబోయిన ఉమేశ్ ఆధ్వర్యంలో ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ముందుగా ఖిలావరంగల్ పెట్రోల్ పంపు నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే, ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి ఏలోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి, ఎన్నారై విభాగం రాష్ట్ర ఇన్‌చార్జి శానబోయిన రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నర్సంపేటలో తహసీల్దార్ రాజేశ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

వరంగల్‌లో న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

వరంగల్ లీగల్, జూలై 20: హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా వేరైనప్పటికీ వరంగల్‌లో ఇప్పటికీ ప్రత్యేక న్యాయస్థానం నెలకొల్పకపోవడం విచారకరమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే, హనుమకొండలో ప్రత్యేక పోక్సో కోర్టును ఏర్పాటు చేయాలని భట్టాచార్యకు బార్ అధ్యక్షుడు మాతంగి రమేశ్‌బాబు విజ్ఞప్తి చేశారు. కోర్టు ప్రాంగణంలో వేర్వేరు భవన సముదాయాలను కలుపుతూ స్కైవే నిర్మించాలని కోరారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి లాడె రమేశ్, తాండమల్ల శ్రీనివాస్ ఉన్నారు.

గర్భిణులకు ఆరోగ్య సూచనలు చేయాలి


వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న పీవో డాక్టర్ పద్మ

చెన్నారావుపేట/ఖానాపురం, జూలై 20: గర్భిణులకు నిత్యం ఆరోగ్య సూచనలు చేయాలని ప్రాజెక్టు అధికారి డాక్టర్ పద్మ వైద్య సిబ్బందికి సూచించారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏఎన్‌సీ క్లినిక్‌ను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు నిరంతరం గ్రామాల్లో పర్యటించి టార్గెట్లు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో కూడా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆమె వెంట వైద్యాధికారి సరోజ, సూపర్‌వైజర్ సువార్త, రాజకుమారి, శ్వేత, క్రాంతి, సరిత, ఆశ కార్యకర్తలు ఉన్నారు. ఖానాపురం మండలం రాగంపేటలో గర్భిణులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్పన వారికి వైద్య పరీక్షలు చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రజిత, ఆశ కార్యకర్త తడుగుల సంధ్య పాల్గొన్నారు.

జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా ఉమారాణి

పోచంమైదాన్, జూలై 20: వరంగల్ జిల్లా ఉపాధి శాఖ అధికారిగా చిలుపూరి ఉమారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జనగామలో పని చేస్తున్న ఆమె బదిలీపై వరంగల్‌కు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న మాధవి ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

దుకాణంలో చోరీ

చెన్నారావుపేట, జూలై 20: డబ్బా దుకాణంలో చోరీ జరిగిన ఘటన పాతముగ్దుంపురం జరిగింది. గ్రామానికి చెందిన పటాన్ నాగులు రోడ్డు పక్కన అల్పాహారంతో కూడిన చిన్న షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి షాపునకు తాళం వేసి ఇంటికి వెళ్లగా, దొంగలు డబ్బాలోకి చొరబడి రూ.10 వేల విలువైన సామగ్రితోపాటు నగదును అపహరించుకుపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నకిలీ వైద్యుల అరెస్టు

ఖిలావరంగల్, జూలై 20: శివనగర్‌లో ఇద్దరు నకిలీ వైద్యులను అరెస్టు చేసినట్లు సీఐ మల్లయ్య శనివారం తెలిపారు. అనుమతి లేకుండా వైష్ణవి ప్రైమరీ హెల్త్ సెంటర్, సూర్య ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వైద్యం చేస్తున్న ఉట్ల శేషాచారి, ఆకారపు కరుణాకర్‌పై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే, విశ్వనాథకాలనీలో భూ కబ్జాకు పాల్పడిన మామిడాల సుభాష్, మేరుగు ప్రభాకర్‌తోపాటు మరో ముగ్గురిపై బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

సర్కారు బడుల బలోపేతానికి సహకరించాలి

చెన్నారావుపేట, జూలై 20: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని బాలికా విద్యాభివృద్ధి అధికారి కొల్లూరి ఫ్లోరెన్స్ కోరారు. ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం జయ అధ్యక్షతన శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం పెరుగుదల, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, స్కూళ్ల అభివృద్ధిపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాని, ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపాలి

నర్సంపేట, జూలై 20: పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని టీచర్ భారతి తల్లిదండ్రులను కోరారు. నర్సంపేటలోని నాలుగో కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులకు శనివారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పిల్లలకు కోడిగుడ్డు, స్నాక్స్‌తోపాటు ఆటపాటల ద్వారా విద్యనందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, అంగన్‌వాడీ సిబ్బంది క్యాతం తేజశ్రీ పాల్గొన్నారు.

'మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం'


సమావేశంలో మాట్లాడుతున్న పెద్దారపు రమేశ్

వరంగల్‌చౌరస్తా, జూలై 20: దేశంలో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో శనివారం వామపక్ష పార్టీల జిల్లా బాధ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో లౌకిక విధానాలను నిలుపుకోవడానికి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ నెల 25న శివనగర్‌లోని సురేందర్ భవన్‌లో నిర్వహించనున్న మతోన్మాద వ్యతిరేక జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య, ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, రాజు పాల్గొన్నారు.